01ATP08_01ATP08.qxd 08-02-2023 PM 11:04 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 09 ఫిబ్రవరి 2023 పేజీలు : 04

# పెద్దారెడ్డి యాత్ర కళకళ..లోకేష్ యాత్ర వెలవెల..

- లోకేష్‌కే జనం కరవైతే తెదేపా ఉనికెక్కడన్న తోపుదుర్తి
- చేతనైతే మా పథకాలు ఆపేస్తామని చెప్పండన్న కేతిరెడ్డి

పాదయాత్రలో పెద్దారెడ్డితో పాటు పాల్గొన్న ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

ఎమ్మెల్యేలు కేతిరెడ్డి, తోపుదుర్తి ద్వయానికి అభిమానుల పూలహారం

తాడిపత్రి, ప్రభాతవార్త

తెదేపా జాతీయ నాయకుడినని చెప్పుకునే నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పాదయాత్రకు జనం లేక వెలవెల పోతుంటే నియోజకవర్గ స్థాయిలో తాడిపత్రి ఎమ్మెల్యే చేపట్టిన పాదయాత్ర జన సందోహంతో కళకళలాడుతోందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. పెద్దారెడ్డి పాదయాత్రతో పోలిస్తే లోకేష్ యాత్ర దిగదుడుపేనని ఆయన ఎద్దేవా చేశారు. మన జగనన్న ప్రభుత్వం రైతు, పేదల పక్షపాత ప్రభుత్వమని, శాసనసభ్యులమైన మేము కూడా జనం కోసం పనిచేస్తున్నామని ఆయన అన్నారు. పెద్దారెడ్డి పాదయాత్ర ఆయన బలాన్ని ద్విగుణీకృతం చేసిందని,లోకేష్ పాదయాత్రలో కనీసం వందమంది కూడా కనిపించకపోవడం తెదేపా ఉనికినే ప్రశ్నార్థకంగా మారిందని ఆయన పేర్కొన్నారు. లోకేష్ పాదయాత్రతో ప్రతిపక్ష పార్టీకి ప్రజాదరణ పెరుగుతుందని ఆశించిన ఆ పార్టీ నాయకులకు నిరాశే మిగిలిందని, ఇతర నియోజకవర్గాల నుంచి ఏ నాయకులు ఆ పాదయాత్రకు వెళ్లి సంఘీభావం ప్రకటించిన ఆనవాలు కనిపించడం లేదని ఆయన అన్నారు. నియోజకవర్గ స్థాయి నాయకులే లోకేష్ పాదయాత్రకు సంఘీభావం తెలుపకుండా ఇళ్లకే పరిమితమైతే తెదేపా శ్రేణులో ఏ విధంగా ఆత్మవిశ్వాసం నింపుతారని ఆయన తెలిపారు.లోకేష్ పాదయాత్ర తెదేపాకు పాడియాత్రగా మారిందని, తాడిపత్రిలోనే కాదు జిల్లాలో, రాష్ట్రంలోనూ తెదేపా ఉనికి కోల్పోతోందని ఆయన పేర్కొన్నారు.

**- చేతనైతే మా ప్రభుత్వ పథకాలు ఆపేస్తామని చెప్పండి..:కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి**

14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు హయాంలో ప్రజలకు ఏమి చేశారో చెప్పలేని స్థితిలోనూ, తమన గెలిపిస్తే భవిష్యత్తులో ఏమి చేస్తామో చెప్పలేని దుస్థితిలోనూ తెలుగుదేశం పార్టీ మిగిలిపోయింది. చేతనైతే చంద్రబాబు నాయుడు గాని, లోకేష్ గాని, తెదేపా నాయకులు గాని ప్రస్తుతం మా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వారి ప్రభుత్వం వస్తే నిలిపివేస్తామని చెప్పాలని సవాల్ విసురుతున్నాం. మా పథకాలను నిలిపివేస్తామని ధైర్యంగా చెప్పలేకున్నారంటే మా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మంచివని వారు ఒప్పుకున్నట్లే కదా.వీరితో పాటు అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి పెద్దారెడ్డి చేపట్టిన పాదయాత్రలో పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

పెద్దారెడ్డి పాదయాత్రకు తరలివచ్చిన అనంత ఎమ్మెల్యే అనంత

# అప్పర్‌భద్రా... రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు

ఐక్యతను చాటుతున్న సిపిఐ, కాంగ్రెస్ పార్టీ నేతలు

**- ప్రాజెక్టు నిర్మిస్తే రాయలసీమ ఎడారే**
**- కర్ణాటక ఎన్నికల్లో లబ్దికోసమే నిధులు కేటాయించిన కేంద్రం**
**- సుప్రీం కోర్టు తీరుపకు విరుద్ధంగా అప్పర్ భద్రా నిర్మాణం**
**- సీఎం సహా మంత్రులు ఎంపిలు నోరు మెదపడం లేదు**
**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, సాగునీటి ప్రాజెక్టుల విశ్లేషక నిపుణుడు లక్ష్మినారాయణ, కాగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి**

**అనంతపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త బ్యూరో**

కేంద్ర ప్రభుత్వం తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఎగువ భద్ర లిఫ్ట్ ఇరిగేషన్‌ప్రాజెక్టు నిర్మాణానికి వేల కోట్ల నిధులు విడుదల చేసిందని ప్రాజెక్టు నిర్మాణం జరిగితే రాయలసీమ ప్రాంతం ఎడారిగా మారుతుందని సిపిఐ రాష్ట్ర కార్దయర్శి వర్గ సభ్యుడు జగదీష్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని జడ్పి సమావేశమందిరంలో సిపిఐ అనుబంధ ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఎగువ భద్ర ప్రాజెక్టు నిర్మాణంపై అన్ని రాజకీయ పార్టీలు, రైతు, ప్రజా సంఘాల నాయకులతో కలిసి నిరసన సదస్సు నిర్వహించారు.

ఏపి రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సాగునీటి ప్రాజెక్టు విశ్లేషక నిపుణుడు లక్ష్మినారాయణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, పుట్టపర్తి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కర్ణాటకప్రభుత్వం అక్రమంగా తుంగభద్రపై లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మిస్తోందని అసహనం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు నిర్మాణం జరిగితే భవిష్యత్తులో రాయలసీమకు చుక్క నీరు వచ్చే పరిస్థితి ఉండదని ఎడారిగామారే ప్రమాదం ఉందని దీంతోపాటు తెలంగాణ, రాజోలు బండ ప్రాజెక్టు, శ్రీశైలం డ్యాంకు సైతం నీరు అందే అవకాశం లేకుండా పోతుందని విచారం వ్యక్తం చేశారు. అప్పర్ భద్రా వల్ల జరిగే నష్టాన్ని అంచనా వేసే రాష్ట్ర ప్రజలకు తెలిపేందుకు ఈ నెల 13 నుంచి 24 వరకు ఎపి సాగునీటి ప్రాజెక్టుల కాలవ్లపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, కార్యదర్శి వర్గ సభ్యులు పర్యటించనున్నామన్నారు. మొదటి రోజు తుంగభద్ర డ్యాం చేరుకుని బోర్డు చైర్మన్ కార్యదర్శిలతో చర్చించి పూర్తి వివరాలు సేకరిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలను చైతన్య పరిచి బిజెపి ప్రభుత్వంపై ఉద్యమిస్తామన్నారు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యూనల్‌పై సుప్రీం కోర్టులో వ్యాజ్యం నడుస్తున్న నేపథ్యంలో ఎగువ భద్ర ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం దుర్మార్గమైన చర్య అని ఘాటుగా విమర్శించారు. కేంద్రం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి నిధులు కేటాయించడం సుప్రీం కోర్టు నిబంధనలకు విరుద్ధమనిమండి పడ్డారు. తక్షణమే రాష్ట్రప్రభుత్వం సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ ప్రాజెక్టుల నిర్మాణంపై రాయలసీమ వాసిగా స్పందించాల్సిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బిజెపితో లాలూచీతో నోరు మెదపడం లేదని తూర్పారబట్టారు. అప్ర్ భద్రకు 5,300 కోట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తే పార్లమెంట్‌లోవైసీపీ ఎంపిలు ఏ మాత్రం ఖండించకపోవడం దారుణమన్నారు. ఇది చాలదన్నట్లుగా రాష్ట్ర మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, మిథున్‌రెడ్డి ఎగువ భద్రను పొగడటం సిగ్గు చేటన్నారు. రాయలసీమలో పుట్టిన సీఎం జగన్‌కు సీమ ప్రజల మీద ప్రేమ లేదని బిజెపి ప్రభుత్వం సవతి ప్రేమ చూపిస్తోందని ఏకరువు పెట్టారు. అప్పర్ భద్ర ఆపేందుకు అన్ని రాజకీయ పార్టీలు, రైతు, ప్రజా సంఘాలు, ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాయలసీమకు భవిష్యత్తు ఉండాలంటే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అప్రమత్తం కావాలని కోర్టుకు వెళ్లడమే కాకుండా తమ పోరాటంలో భాగస్వామ్యం కావాలని హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, కేశవరెడ్డి, శ్రీరాములు, లింగమయ్య, మల్లికార్జున, రమణ, సంతోష్‌కుమార్, ఎపి గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రామాంజినేయులు, టిడిపి అధికార ప్రతినిధి శివబాల, బిసి సెల్ జిల్లాకార్యదర్శి నరసింహులు, రైతు సంఘం నాయకులు పంచ రామకృష్ణ, ధనుంజయ, రమేష్, పండ్లతోటల సంఘం నాయకులు అనంత రాముడు, రాము, మానవ హక్కుల సంఘం నాయకులు బాషా, సీపీఐ ఎమ్మెల్ నాయకుడు చంద్రశేఖర్, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకుడు నాగరాజు, పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగరాజు, రైతు ప్రజా సంఘాల నాయకులు, వామపక్ష పార్టీలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక అక్రమ ప్రాజెక్టుల నిర్మాణాన్ని వ్యతిరేకించాలి

**- అప్పర్ భద్ర ప్రాజెక్టుని తక్షణ మూకుమ్మడిగా ఆపాలి - భవిష్యత్తులో అనంత జిల్లా ఎడారే**
**- కర్ణాటక ఎన్నికల్లో బిజెపి లబ్ది కోసమే రూ.5,300 కోట్లు**
**- రాయలసీమ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలి**
**- లేకుంటే రాయలసీమకు మరింత అన్యాయం**
**- ఏపి అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి నేతలు**

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కెవి.రమణ, ఆలూరు రామిరెడ్డి

**అనంతపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త బ్యూరో**

అక్రమంగా ప్రాజెక్టులను నిర్మిస్తూ తరతరాలుగా అన్యాయం చేస్తున్న కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ విధానాలను రాయలసీమ వాసులు ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని ఏపి అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి (ఏవిఎస్ఎస్) పిలుపు నిచ్చి ంది. బుధవారం

మిగతా 4లో..

# తక్కువ ధరలో నాణ్యమైన వస్తువులు అందించాలి

## - మార్ట్‌ను పరిశీలించిన కలెక్టర్ బసంత్‌కుమార్

మహిళా మార్ట్ సభ్యులతో కలెక్టర్ బసంత్‌కుమార్, మార్ట్‌లోని వస్తువులను పరిశీలిస్తున్నన్న కలెక్టర్

**బత్తలపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

మహిళా సంఘ సభ్యులే పెట్టుబడిదారులుగా వుండి ఏర్పాటు చేసిన భారతి మహిళా చేయూత మార్ట్‌లో ప్రజలకు నాణ్యమైన వస్తువులు తక్కువ ధరలో అందించి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని కలెక్టర్ బసంత్‌కుమార్ మహిళా సంఘ సభ్యులకు సూచించారు. బుధవారం మండలకేంద్రంలోని తాడిపత్రిరోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మార్ట్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహిళా సంఘ సభ్యులతో మాట్లాడుతూ మార్కెట్ ధరలకన్నా తక్కువ ధరలకే నాణ్యమైన వస్తువులను ప్రజలకు అందించి వారి ఆదరాభిమానాన్ని చూరగొనాలన్నారు. ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి మరింత ఊతం ఇచ్చేలా మార్ట్‌ల ఏర్పాటు కార్యాచరణను ప్రారంభించిందన్నారు. ప్రతి మండలంలోనూ ఏర్పాటు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. మండలంలోని మహిళా సంఘాల సభ్యులందరూ పెడరేషన్‌గా ఏర్పడి అందులో ప్రాథమికంగా ఒక్కొక్కరు రూ. 300లు షేర్‌క్యాపిటల్‌లా పెట్టుబడి పెట్టి మార్ట్‌ను ఏర్పాటు చేయాలన్నారు. మహిళా సంఘాల సభ్యులందరూ ప్రతినెలా తమకు అవసరమైన నిత్యావసరాలు ఈ మార్ట్‌లోనే కొనుగోలు చేసేలా ప్రోత్సహించాలన్నారు. ఇతర వ్యక్తులను ఆకర్షించేలా మార్కెట్ ధరకే నాణ్యమై వస్తువులను హోల్‌సేల్‌గా అందించాలన్నారు. మండలంలో 8,560మంది సభ్యులుండగా ఇప్పటి వరకు 7,333ల మంది రూ. 300లు చెల్లించి సుమారు రూ. 22లక్షలు వెచ్చించి ఈ మార్ట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని డిఆర్‌డిఏ పిడి నరసయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కోటి సుధ, తహశీల్దార్ యుగేశ్వరిదేవి, ఎంపిడిఓ సాయిమనోహర్, మహిళా మార్ట్ సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు మేలు జరగాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి

**కొత్తచెరువు, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ ఇలా అన్ని వర్గాల ప్రజలకు మేలు కలిగి రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనించాలంటే మళ్ళీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కవాలని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండల పరిధిలోని పోతులకుంట గ్రామంలో బుధవారం తెదేపా నాయకులు కార్యకర్తలు, మహిళా లీడర్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని పాల్గొని ఇదేం ఖర్మ రాష్ట్రానికి అను కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లె తెదేపా నాయకుల ఇళ్ళ వద్దకు వెళ్ళి ఇదేం ఖర్మ రాష్ట్రానికి అను కార్యక్రమం నిర్వహించారు. పల్లె ఇంటింటికి వెళ్ళి గత తెలుగుదేశం ప్రభుత్వానికి ప్రస్తుత వైసిపి ప్రభుత్వ పాలన వైఫల్యాల తీరును వివరించారు. వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఒక్క ఛాన్స్ అంటూ అధికారం చేపట్టి అన్ని వర్గాల ప్రజలను మోసం చేయడంతో పాటు అభివృద్ధి పూర్తిగా కుంటుంబడిందన్నారు. వచ్చే 2024 ఎన్నికల్లో ఇలాంటి సైకో పాలనకు స్వస్తి చెప్పి సైకిల్ పాలనను స్వాగతించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి సాలక్కగారి శ్రీనివాసులు, కన్వీనర్లు శ్రీనివాసులు, రామకృష్ణ, భైరాపురం సర్పంచ్ రవి, మాజీ సర్పంచ్‌లు సూర్యనారాయణ, రమేష్ రెడ్డి వెంకటరమణప్ప, నాగేంద్ర ప్రసాద్, డ్రైవర్ కేశప్ప, లింగప్ప, మాధవి, నాగమణి, మురళీ, రామచంద్ర, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తెదేపా నాయకులు దృశ్యం

# మా నమ్మకం నువ్వే "జగన్"

**- నినాదం ప్రతి ఇంటికీ చేరాలి - గృహ సారధులే విజయ సారధులు**
**- మనం చేస్తున్న అభివృద్ధిని ప్రతి ఒక్కరికీ తెలియచేద్దాం**
**- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి**

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్న ప్రతి ఇంటి గడపకు మా నమ్మకం నువ్వే జగన్ నినాదాన్ని తీసుకెళ్లాలని నూతనంగా నియమితులైన గృహ సారధులకు అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. నగరంలో నూతనంగా నియమితులైన గృహ సారధులకు శిక్షణ కార్యక్రమాన్ని నగరంలోని కెటిఆర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డితోపాటు నియోజకవర్గ పరిశీలకులు వెంకటరెడ్డి యాదవ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ఆర్‌సిపి పటిష్టత, ప్రజలతో మమేకం అవ్వాలన్న లక్ష్యంతో పార్టీ తరుపున సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులను ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా గడప వద్దకే అవినీతి రహిత పాలనను అందిస్తున్నారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా గత 158 రోజులుగా అర్బన్ నియోజకవర్గ పరిధిలోని ఇంటింటికీ వెళ్తుంటే ఏ ఇంటికి వెళ్తున్నా సంక్షేమ పథకాలు అందుతున్నా యని వాలెంటీర్లు స్పందిస్తున్నారని ఆనందంగా చెబుతున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏ సంక్షేమ పథకమైనా గంటల వ్యవధిలోనే లబ్దిదారులకు చేర్చే సచివాలయ వ్యవస్థ మన రాష్ట్రంలోనే ఉండటం, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. చెప్పిందే.. చేస్తారన్న నమ్మకం, భరోసా ప్రజల్లో ఉందని ఆ భరోసాను మరింత పెంచేందుకై ప్రజలతో మమేకం అయ్యేందుకు వార్డు వాలెంటీర్లకు తోడుగా గృహ సారధులను నియమించడం జరుగుతోందన్నారు. వార్డు వాలెంటీర్లతో కలిసి గృహ సారధులు ప్రతి ఇంటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు జరిగిన మేలును వివరించాలని ఇదే సందర్భంలో లబ్ది చేకూరిన ఇంటికి మా నమ్మకం నువ్వే జగన్ నినాదపు పోస్టర్లు అతికించాలని వివరించారు. గతంలో ఏ పార్టీ చేపట్టని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో అర్బన్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలుచేపట్టడం జరిగిందని, మనం చేస్తున్న మంచిని ప్రతి ఒక్కరికీ వివరించాలని సూచించారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉంటేనే సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. అంతేకాకుండా గతంలో ఎన్నడూ లేని విధంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి 1.25లక్షల ఉద్యోగాలను భర్తీ చేశారన్నారు. మనం చేసిన మంచిని ప్రజలకు వివరించి మరింత చేరువ అవుదామని పిలుపునిచ్చారు. గృహ సారధులే విజయసారధులని, రానున్న ఎన్నికల్లో మరోసారి వైసీపీ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గృహ సారధుల విధులను వివరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, రాష్ట్ర ఉర్దు అకాడమి చైర్మన్ నదీమ్ అహ్మద్, మేయర్‌వసీం, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, మాజీ మేయర్ రాగే పరుశురామ్, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, జిల్లా పక్స్‌బోర్డు అధ్యక్షులు కాగజ్‌ఘర్ రిజ్వాన్ పలు కార్పోరేషన్ల డైరెక్టర్లు గౌస్‌బేగ్, శ్రీదేవి, నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జ్ చింతా సోమశేఖర్‌రెడ్డి, ఆలమూరు శ్రీనివాసరెడ్డి, చింతకుంటమధు, కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, లక్ష్మన్న, వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి, రమేష్‌గౌడ్, మహిళా విభాగం మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణితోపాటు పెద్ద ఎత్తున వైసీపీ నేతలు కార్పోరేటర్లు పాల్గొన్నారు.

# తాడిపత్రి శాసనసభ నియోజకవర్గ మండలాల కన్వీనర్ల ఏర్పాటు

**అనంతపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త బ్యూరో**

తాడిపత్రి శాసనసభ నియోజకవర్గంలో మండలాల వారీగా తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్లు, ఆయా మండలాలకు సంబంధించి తెలుగు మండల అధ్యక్షులను నియమిస్తూ టీడీపీ తాడిపత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అస్మిత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. నియామక వివరాలు ఇలా ఉన్నాయి. తాడిపత్రి నియోజకవర్గంలోని పెద్దవడుగూరు టీడీపీ మండల కన్వీనర్‌గా కొండూరు కేశవరెడ్డి, పెద్దవడుగూరు మండల తెలుగు యువత అధ్యక్షులుగా నాగేశ్వర్‌రెడ్డి(కాసేపల్లి)లను నియిమించారు. యాడికి మండలం పార్టీ మండల కన్వీనర్‌గా రుద్రమనాయుడు, యాడికి తెలుగు యువత మండలం మెకానిక్ బాబు, పెద్దపప్పూరు టిడిపి మండల కన్వీనర్‌గా రఘు (కొట్టాలపల్లి), తెలుగు యువత మండల అధ్యక్షులుగా యం.అనిల్(ధర్మాపురం), తాడిపత్రి మండల తెలుగు దేశం పార్టీ కన్వీనర్‌గా నరేంద్రనాయుడు, తెలుగుయువత మండల అధ్యక్షులు జయనాగేశ్వర్‌రెడ్డిలను నియమించారు. తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఖాదర్‌బాషాలను నియిమిస్తూ జెసి అస్మిత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## గృహ ప్రవేశానికి హాజరైన ఉన్నం హనుమంతరాయ చౌదరి

గృహ ప్రవేశ కార్యక్రమంలో ఉన్నం

**కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** దొడగట్ట కొండన్న తమ్ముడు రమణ-శైలజ నూతన గృహ ప్రవేశ ఆహ్వానం మేరకు హాజరైన కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయ చౌదరి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్లు మల్లికార్జున, పాపంపల్లి రామాంజినేయులు, ఆర్‌జి శివశంకర్, ఉన్నం ఉదయ్‌భాస్కర్‌చౌదరి, దురదకుంట గరికపాటి సురేష్, నరసాపురం మురళీ, గడ్డం రామాంజినేయులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మల్లిపల్లి నారాయణ, గొర్ల గోవిందప్ప, ఉటెంకి రామాంజినేయులు, ములకనూరు కిష్ట, ఎర్రంపల్లి సత్తి, మునీర్, శమీర్, బోర్ల గోపాల్, కిషోర్, రాజేష్, గోపి, తెలుగు యువత జిల్లా కార్యదర్శి రామమూర్తినాయుడు, దొడగట్ట చంద్ర, మాజీ కౌన్సిలర్ కృష్ణమోహన్, నరసాపురం వెంకటేషులు, గొల్లరాము తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌బీకేల ద్వారా శనగల కొనుగోలు ఏఓ సరిత

**బ్రహ్మసముద్రం పిబ్రవరి 08 ప్రభాతవార్త, :** ఆర్‌బీకేల ద్వారా శనగల కోనుగోలుకు ప్రభుత్వం అనుమతి ఉందని ఏఓ సరిత తెలిపారు. 2022,2023 సంవత్సరంకు గాను ఆర్‌బీకేలద్వారా రూ 5,335 రుపాయలకు క్వింటాల్‌కు ఇవ్వనున్నట్టు ఈ క్రాప్‌ద్వారా పంటనమోదు చేసుకొన్న వారుమాత్రమే తమ పేర్లను నమోదు చేసుకొలాలని తెలిపారు

## ఈనెల 12న ఉచిత కంటివైద్యంను సద్వినియోగం చేసుకోండి

ఛేంజ్‌ఫర్ సోసైటీ టీం

**బ్రహ్మసముద్రం పిబ్రవరి 08 ప్రభాతవార్త, :** మండలంలోని వేపులపర్తి గ్రామంలో ఛేంజ్‌ఫర్ సోసైటీ టీం అధ్వర్యంలో శంతిరాం కంటి అసుపత్రి వారి సౌజన్యంతో చన్నమల్లప్ప,ప్రభాకర్‌రెడ్డి గారి అధ్వర్యంలో ఈనెల12తేది అదివారం ప్రాథమిక పాఠశాల అవరణంలో నిర్వహించు మెఘా కంటివైద్యశిభిరం విజయవంతం చేయాలని ఛేంజ్‌ఫర్ సొసైటీటీం అన్నారు. హృదయానికి సంభందిత వ్యాదులు బీపి,షుగర్ వంటి వ్యాదులతో భాదపడువారు ఈ కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆపరేషన్‌కొరకు హాజరైయ్యేవారు అధార్‌కార్డు,రేషన్‌కార్డు, రెండు పాస్‌పోర్టు సైజుపొటో,ఆరోగ్యశ్రీకార్డు సెల్‌ఫోన్ వెంటతీసుకురావాలన్నారు

## రాజీపడితే రాచమార్గమే యస్ఐ పరశురాముడు

రాజీకి కౌన్సిలింగ్ ఇస్తున్న దృశ్యం

**బ్రహ్మసముద్రం పిబ్రవరి 08 ప్రభాతవార్త, :** రాజీపడితే రాచమార్గమేనని యస్ఐ పరశురాముడు అన్నారు. ఈ నెల 11 కోర్టులో పెండింగ్ కేసులను లోకాదలత్ కార్యక్రమం ద్వారా గతకొద్దిరోజులుగా పెండింగ్‌లోవున్న కేసులను ఇరువురితో కౌన్సిలింగ్ జరిపి వారి సమ్మతితో కేసులను లోకాదలాత్ కార్యక్రమంద్వారా రాజీ చేసేకార్యక్రమంలో భాగంగా ఈ రోజు రాజీపడేవారితో మాట్లాడి కేసులను కొట్టేసేలా చర్యలు చేపట్టారు

## ఆర్‌టిసి బస్సు కారు ఢీ

ఆర్టిసి బస్సు కారు ఢీ కొన్న దృశ్యం

**కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 8 ప్రభాత వార్త :** కారులో ప్రయాణికులు సురక్షితం ఓవర్ ట్రాక్ చేసిన ఆర్టిసి డ్రైవర్ మండల పరిధిలోని బోరంపల్లి పాలిటెక్నిక్ కళాశాల వద్ద గల హైవే బళ్లారి అనంతపురం ప్రధాన రహదారి ఆర్టిసి బస్సు కారు ఢ్ర కొనడంతో ఆర్టిసి బస్సులో ప్రయాణిస్లున్న ప్రయాణికులకు చెందిన కారులో వస్తున్న నివాసులకు ఎటువంటి ప్రమాదం జరగలేదు. స్థానికులు కారు డ్రైవర్ తెలిపిన మేరకు ఆర్‌టిసి డ్రైవర్ ఓవర్ ట్రాక్ చేయడంతోనే జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## పేద విద్యార్థులకు విదేశీ విద్యను దూరం చేసిన జగన్ సర్కార్

### టిడిపి బిసి సెల్ అధ్యక్షుడు పూజారి తిప్పయ్య

తహశీల్దార్‌కు వినతి అందిస్తున్న టిడిపి శ్రేణులు

**రాయదుర్గం, ఫిబ్రవరి 8 ప్రభాత వార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో దళిత, బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు విదేశీ విద్యను దూరం చేశారని రాయదుర్గం తెలుగుదేశం పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు పూజారి తిప్పయ్య అన్నారు. ఈ విషయంపై రాయదుర్గం తెలుగు తమ్ముళ్లతో కలిసి నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పసుపులేటి నాగరాజు, జిల్లా బిసి సెల్ నాయకులు పోరాళ్ల ధనర్జున, భజంత్రీ కృష్ణ, జిల్లా ఎస్సీ సెల్ మల్లి, కావలి రవి,పై తో సిద్దన్న, దబ్బిడి నాగరాజు, నాగరాజునాయక్, ఆటో వెంకటేసులు, మల్లెసి, నాగరాజు, రాము, గపూర్, బంజోబి విజయ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు రమేష్ దాసరి సత్తి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమానికి జనసేన పెద్దపీట

### -జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి


చెక్కును అందచేస్తున్న దృశ్యం

**చిలమత్తూరు, ఫిబ్రవరి 8 ప్రభాత వార్త :** రాష్ట్రంలో కార్యకర్తల సంక్షేమానికి జనసేన పార్టీ పెద్దపీట వేసిందని, దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయనటువంటి సభ్యత్వ నమోదు ప్రక్రియలో భాగంగా ఇన్సూరెన్స్ చేసి మృతి చెందిన కార్యకర్తలకు 5 లక్షలు, క్షతగాత్రులకు సంగం మొత్వం చెల్లింపు వంటి బృహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పార్టీ ఏదైనా వుందంటే గర్వంగా చెబుతున్నాం ఒక జనసేన పార్టీ అని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు గత ఏడాది ప్రమాదంలో చిలమత్తూరు మండలం పలగలపల్లి గ్రామానికి చెందిన జనసేన క్రీయాశీలక కార్యకర్త మంజునాథ్ మృతి చెందగా వారి కుటుంబానికి జనసేన పార్టీ తరుపున 5 లక్షల రూపాయల చెక్కును బుధవారం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ దేశంలో సభ్యత్వం వున్న పార్టీ కార్యకర్తలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించిన ఏకైక పార్టీ జనసేన పార్టీ అన్నారు. ప్రమాదవశాత్తు తమ పార్టీ కార్యకర్తలు మృతి చెందితే వారి ఇంటికి పెద్ద దిక్కుగా అండగా వుండాలనే ఉద్దేశ్యంతోనే జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఈ మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. మూడవ విడతలో జరుగుతున్న జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పెద్దఎత్తున సభ్యత్వం తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్య క్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, చిరంజీవి, హిందూపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఆకుల ఉమేష్, జిల్లా కార్యదర్శి రమణ, సహాయ కార్యదర్శి ఆనంద్, కృష్ణ, ఈశ్వరయ్య, పత్తి చంద్రశేఖర్, మండల అధ్యక్షులు చిన్నాప్రవీణ్, అగ్గి శ్రీనివాసులు, మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

## 16వవార్డులో గడపగడపకు

సంక్షేమ ప్రతులను అందిస్తున్న ఎంఎల్‌సి

**హిందూపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** హిందూపురం మున్సిపాలిటీ 16వవార్డు రహమత్‌పురంలో బుధవారం ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకుంటూ పథకాల ప్రతులను అందచేశారు. స్థానికులు తెలిపిన సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదాన భవనానికి ఫ్యాన్లు వితరణ

ఫ్యాన్లు అందచేస్తున్న దృశ్యం

**హిందూపురం టౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** లేపాక్షి దుర్గా పాప నాశేశ్వర, వీరభద్ర స్వామి ఆలయానికి చెందిన అన్నదాన భవనానికి లైఫ్ వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఉదయ్‌కుమార్, మనోజ్ (మింటు), శ్రీరామిరెడ్డి, రామాంజినేయులు, నిషార్‌లు 8 ఫ్యాన్లను అందచేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు రాంప్రసాద్, అంజన్‌రెడ్డి, వీరన్నలు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## నాడు నేడు కింద అదనపు గదులకు స్లాప్

స్లాప్ వేస్తున్న దృశ్యం

**బొలుగుప్ప, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో నాడు నేడు కింద 10 రూపముల అదనపు గదులకు 1.17 కోట్లు మంజూరైంది. బుధవారం నాలుగు గదులకు స్లాప్ డిఇ అరుణ్‌కుమార్, ఎంఇఓ మల్లారెడ్డిల ఆధ్వర్యంలో స్లాప్ వేశారు. మిగిలిన ఆరు గదులకు త్వరలో వేస్తామని, నాలుగు గదులు రూఫ్‌లెవెల్‌వరకు వచ్చాయని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ.. విద్యార్థిని విద్యార్థులకు నాడు నేడు కింద అదనపు గదులు రావడం వల్ల ఉపాధ్యాయుల బృందం హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థిని విద్యార్థులు కూడా ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెఇ సుధాకర్, సచివాలయ ఇంజినీర్ భరత్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ బిసి మైనార్టీ విదేశీ విద్యను దూరం చేస్తున్న జగన్ ప్రభుత్వం నశించాలి

అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండల కేంద్రంలో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం తెలుగుదేశ పార్టీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు ఆదేశాను సారం రాష్ట్ర బిసి సాధికార సమితి ఆనంద్ ఆధ్వర్యంలో నల్లరిబ్బన్లను ధరించి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

విగ్రహ నికి పూలమాల వేసి మౌన దీక్షను చేస్తూ ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు విదేశీ విద్యను దూరం చేయకుండా వారికి అన్ని రకాల సదుపాయాలను కల్పించాలని కుందుర్పి తహశీల్దా రు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహజంచి తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కరిగానపల్లి సర్పంచు మల్లికార్జున, మాజీ ఎంపిటిసి మల్లికార్జున, మాజీ సర్పంచు పెద్ద నరసింహప్ప, మాజీ వైస్ ఎంపిపి రవి, పార్లమెంట్ కార్యదర్శి శ్రీనివాసులు, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివలింగప్ప, టీచర్ ఈరన్న, టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి మహేష్, ఐటిడిపి మండల కోఆర్డినేటర్ మటం అనిల్, బసాపురం హనుమంతరాయుడు, రవి, ఐటిడిపి ఛాంపియన్ తిప్పేస్వామి, నిజవల్లి మడివాలప్ప, శీగలపల్లి బాబు, వెంకటేష్, కుందుర్పి శ్రీరామన్న, బెస్తరపల్లి ఓబులపతి, రిటైర్డ్ టీచర్ ప్రసాద్, ఈరదాసప్ప, ఈరన్న, కలిగిలిమి బాబు, నారాయణప్ప, పూజారి, ఎరిష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానమునకు వాల్మీకి సంఘం అధ్యక్షులు విరాళం


విరాళం అందిస్తున్న బండి కిష్టప్ప

**రాయదుర్గంటౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** భక్తులకు అన్నదానం కోసం రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకులు బండి కిష్టప్ప విరాళం అందించారు. బుధవారం ఆయన ఆ సేవా సమితి కార్యదర్శి ఎన్‌టి సిద్దప్ప ఉపాధ్య క్షుడు మలకన్న కోశాధికారి బండి చంద్రశేఖర్‌లతో కలిసి రూ 5100 లు సర్వధర్మ నిలయం ట్రస్ట్ సభ్యులు విరాళం అందించారు. శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం పేరూరు గ్రామంలో శివపురం రోడ్డులో ఉన్న అక్షయ ఈ టెక్నో స్కూల్ నందు ఈనెల 18న శివరాత్రి సందర్భంగా అన్నవ్ బాబా వారి ఆరాధన ఉత్సవాలు సభ్యులు తెలిపారు. ఈ ఆరాధనోత్సవాల్లో పాల్గొననున్న భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం కోసం విరాళం సేకరిస్తున్నట్లు ట్రస్టు మహిళా సభ్యులు వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులకు వివరించారు. ఈ సందర్భంగా విరాళం అందుకున్న ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ అడిగిన తక్షణమే అన్న సంతర్పాణకు విరాళం ఇచ్చినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కష్టపడి ఒక స్థాయికి వచ్చిన వారు మాత్రమే నలుగురికి సహాయ సహకారాలు అందిస్తూ రూపకారానానికి ఉపయోగపడతారని అలాంటి వ్యక్తుల కోవలోకి నాయకులు బండి కిష్టప్ప చేరుతారని ఆ ట్రస్టు సభ్యులు కొనియాడారు. కుల, మత రాజకీయ, పార్టీలకు అతీతంగా పుణ్య కార్యాలకు విరాళాలు అందిస్తున్న మనస్సు మహరాజులకు మీకు ఆ భగవంతుడి కృప ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని వారు ఆకాంక్షించారు. అన్ని విధాల సంపాదించేవారు ఎంతో మంది ఉన్నారని ఇతరులకు ఎంతో కొంత సాయం అందించి ఆదుకోవాలన్న గుణం కొందరికే ఉంటుందని వారు అన్నారు.

## కృత్రిమ గర్భంతో ఆవుల్లో హైబ్రీడ్ జాతి

ఆవుల్లో కృత్రిమ గర్భం చేస్తున్న వెటర్నరీ అసిస్టెంటు

**డి.హిరేహాళ్ పిబ్రవరి 8 ప్రభాతవార్త :** ఆవుల్లో కృత్రిమ గర్భం ద్వారా గుజరాత్‌కు చెందిన హైబ్రీడ్ జాతి ఉత్పత్తితకి పశు సంవర్ధక శాఖ శ్రీకారం చుట్టింది. బుధవారం డి.హిరేహాళ్ మండలం సోమలాపురం సచివాయం పరిధిలో సర్పంచు యు.సుదర్శన్‌రెడి ఆధ్వర్యంలో వెటర్నరీ అసిస్టెంటు వసంతకుమారి సాహివాలా హైబ్రీడ్ గుజరాత్ జాతికి సెందిన హైబ్రీడ్ వీర్యం(సెమెన్)ను సోమలాపురం గ్రామానికి చెందిన రైతు మూకన్న గారి ఈశ్వర్ ఆవుకు కృత్రిమ గర్భ సెమెన్ వేసినట్లు ఆమెతెలిపిరు. ఈ సందర్భంగా వెటర్నరీ అసిస్టెంట్ మాట్లాడుతూ మండలంలో మొట్ట మొదటి సారిగా ప్రయోగాత్మ కంగా గర్భ సంచికి సెమెన్ ఇంజెక్ట్ చేయడం జరిదని ఈ ఆవుకు జన్మనిచ్చిన ఆవుల పాలు లీటరుకు రూ.250 వరకు ధర పలుకుతుందని ఆమె సూచించారు. ఈ సెమెన్ ద్వారా నూటికి 90 శాతం వరకు ఆడ ఆవులు జన్మిస్థాయని మరో 10శాతం మొగ దూడలు (కుర్రలు) జన్మిస్థాయన్నారు. ఇందులో మరి కొన్ని జాతులు జీర్, తంగి, ఎస్.హెచ్, సాహివాల, హైబాల్, ముర్ర, ఒంగోలు జాతి లాంటివి అనేకం ఉన్నాయని రైతుకు వ్యవసాయంకు ప్రత్యామ్నాంగా ఇది ఎంతో మేలు చేకూరుస్తుందరి రైతులు ఈ హైబ్రీడ్ జాతి ఆవుల ఉత్పత్తిపై దృష్టి సారించాలని ఆమె తెలిపారు. ఇందులో వైకాపా నాయకుడు అంజిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## నూతన కన్వీనర్లకు అభినందనలు


నూతన కన్వీనర్లకు సన్మానం చేస్తున్న సచివాలయ సిబ్బంది

**డి.హిరేహాళ్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** మండలంలోని సచివాలయాల నూతన కన్వీనర్ రాళ్ళ తిమ్మారెడ్డికి ఎంపీడీఓ భాస్కర్ బాబుతో కలసి గొడిసెలపల్లి సచి వాలయ సిబ్బంది ముందుగా శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. బుధవారం గొడిసెలపల్లి సచివాలయంలో సర్పంచు రాళ్ళ రామలక్ష్మి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేసి గ్రామ సచివాలయంకు నూతనంగా ఎంపికైన సచివాలయ కన్వీనర్లు బండి రామకృష్ణ, గుడ్డం శారద, బోయ అశోక్ లకు అభినందనలు తెలిపి సన్మానం చేశారు. సర్పంచు సూచనల మేరకు వైకాపా జిల్లా స్టారింగ్ కమిటి సభ్యులు రవీంద్రనాథ్‌రెడ్డిని సన్మానించి పంచాయతీ అభివృద్ధికి మీ వంత సహాయ సహకాలతో పాటు సూచనలు తమకు అందించి సహకరించాలని సర్పంచు, పలువురు వార్డు సభ్యులు కోరారు. మండల సచివాలయాల నూతన కన్వీనర్, గొడిసెలపల్లి సర్పంచు సలహాదారులు రాళ్ళ తిమ్మారెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని సచివాలయాల అభివృద్ధికి అందరితో సమన్వయంగా వ్యవహరిస్తూ పక్షపాతం లేకుండ అందరిని కలుపుకుంటు ముందుకు సాగుతానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సచివాలయ పంచాయతీ కార్యదర్శి రాజు, విద్యాకమిటి ఛైర్మెన్ బోయ వన్నూరుస్వామి, వైకాపా కుటుంబ సభ్యులు విజభాస్కర్, భీమరెడ్డి, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నేత మృతిపట్ల సంతాపం వ్యక్తం చేసిన ఉన్నం హనుమంతరాయ చౌదరి

నివాకులు అర్పిస్తున్న ఉన్నం హనుమంతరాయ చౌదరి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతున్న ఉన్నం హనుమంతరాయ చౌదరి

**కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** అనంతపురం జిల్లా కంబదూరు మండలం ఎగువపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు ఉన్నం సత్యనారాయణ చౌదరి గుండెపోటుతో మృతి చెందడంతో విషయం తెలుసుకుని గ్రామానికి చేరుకుని ఆయన భౌతికకాయానికి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, పార్టీ తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉన్నం వెంకటేషులు, చెరుకు మంజు, ఉన్నం లోకనాథ్‌చౌదరి, ఉన్నం గోపాల్, ఉన్నం ఆంజినేయులు, ఉన్నం నారాయణస్వామి, గంగాధర, ఉన్నం రామన్న, జీ గోపాల్, పైడి శ్రీనివాసులు, చెరుకూరి వెంకటేషులు, పైడి పాలన్న, ఎరుకుల శివన్న, బోయలపల్లి తిమ్మరాయుడు, రఘు, పైడి గంగాధర, ఉన్నం కిష్టయ్యచౌదరి, సాయి, హరిజన ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తవ్రగాయాలు

### - ఒకరి పరిస్థితి విషమం

**బత్తలపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** మండలంలోని తంబాపురం క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు తీవ్రంగా గాయపడగా వారిలో ఒకరి పరిస్థితి విషమంగా వుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని నల్లబోయినపల్లి గ్రామానికి చెందిన అభిరామ్‌రెడ్డి ద్విచక్రవాహనంలో తన గ్రామానికి వెళుతున్నాడు. అదే సమయంలో దంపెట్లకు వెళ్లేందుకు వున్న డి.చెర్లోపల్లి విఆర్‌ఏ గంగాధర్ ద్విచక్రవాహనంలో ఎక్కాడు. ద్విచక్రవాహనం తంబాపురం క్రాస్ వద్దకు చేరుకోగానే విద్యుత్ స్థంభం తీసుకుని ట్రాక్టర్ ముందు వెళుతుండగా స్థంభాన్ని డీకొన్నారు. ఈ ప్రమాదంలో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే వారిని ఆర్డీటి ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అనంతపురం తరలించారు. గంగాధర్ పరిస్థితి విషమంగా వున్నట్లు పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న తోటి విఆర్‌ఏలు ఆర్డీటి ఆసుపత్రికి చేరుకుని పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## 8వ రోజు కొనసాగిన కార్మికుల నిరసన

### - పీఎఫ్, ఈఎస్ఐలో అవకతవకలు సరిచేయాలని డిమాండ్

**ఉరవకొండ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** పెండింగ్‌లోవున్న 4 నెలల జీతాలు చెల్లించి ఇతర సమస్యలను పరిష్కరించాలన్న డిమాండ్‌తో శ్రీ సత్యసాయి మంచినీటి పథకం కార్మికులు సీఐటీయు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమం బుధవారం 8వ రోజు కొనసాగింది. పీఏబీఆర్‌లోని పంప్‌హౌస్‌తోపాటు పి.కౌకుంట్లలోని పంప్‌హౌస్‌వద్ద కార్మికులు నిరసన కొనసాగించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ చనిపోయిన కార్మికులకు గ్రాట్యుటీ, బోనస్ లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ ఇస్తూ పీఎఫ్, ఈఎస్ఐలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి సరిచేసి ఈనెల 15వ తేదీలోగా సమస్యలన్నీ పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సమ్మెలోకి వెళ్లడం జరుగుతుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి మంచినీటి పథకం కార్మికుల సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి, నాయకులు త్రిలోక్, శ్రీనివాస్‌నాయక్, గోవిందు, రామచంద్ర, హరి, సైదం, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ పంచాయతీకు పూర్వపు కార్యదర్శి, జేపుపై చర్యలకు రంగం సిద్ధం

### - లోకాయుక్త పిర్యాదుదారు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పోసా రాము

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పోసా రాము

**ఉరవకొండ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** భవన నిర్మాణాలకు అనుమతుల జారీ విషయంలో పంచాయతీకు నష్టం కలిగించిన విషయం రుజువు కావడంతో ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ పూర్వపుకార్యదర్శి జి.శ్యామల, జూనియర్ అసిస్టెంట్ డి.నాగరాజులపై చర్యలకు రంగం సిద్ధమైందని లోకాయుక్త పిర్యాదుదారు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పోసా రాము బుధవారం విలేఖరులకు తెలిపారు. తాను లోకాయుక్తలో పిర్యాదు చేయగా పిర్యాదు సంఖ్య 1097/2022/బి2 ఇరువురిపై కేసు నమోదైందన్నారు. లోకాయుక్త ఆదేశాలతో జిల్లా పంచాయతీ అధికారి విచారణ జరిపి ఆరోపణలు నిరూపణ అయ్యాయని లోకాయుక్తకు రాతమూలకంగా లేఖ రాశారని వివరించారు. గ్రామ పంచాయతీకు సంబంధించి 01-01-20 నుండి 01-11-21 వరకు భవన నిర్మాణ అనుమతులకు సంబంధించి పంచాయతీ కార్యదర్శి, జూనియర్ సహాయకులు ఆర్థికంగా నష్టం కలిగించారన్న పిర్యాదు మేరకు జిల్లా పంచాయతీ అధికారి విచారణ చేసి ఆ మధ్య కాలంలో భవన నిర్మాణాలకు 248 దరఖాస్తులు రాగా అన్నింటినీ గ్రామ పంచాయతీ ఆమోదం పొందియున్నారని, 197 దరఖాస్తులకు నిర్మాణ అనుమతులు మంజూరు కాబడినాయని, అందులో లేఅవుట్ 168 దరఖాస్తులు, నాల్ లేఅవుట్ నందు 29 దరఖాస్తులకు అనుమతులు ఇచ్చారని ఇందులో 22 దరఖాస్తులకు ప్రభుత్వ ఉత్తర్వులు 12 మేరకు 26-02-22 మేరకు ఫీజులు వసూళు చేసియున్నారని మిగిలిన 7 భవన నిర్మాణ దరఖాస్తులకుగాను రూ.1,48,656 తక్కువగా వసూళు చేశారని నిరూపణ అయిందని ఆయన వివరించారు.

## ఆర్బీకేల్లో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో పప్పుశెనగ కొనగోలు కేంద్రాలు

### - పప్పుశెనగ క్వింటాల్ మద్దతుధర రూ.5,335

**ఉరవకొండ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** మండల వ్యాప్తంగా అన్ని రైతు భరోసా కేంద్రాల్లో (ఆర్బీకేల్లో) ఏపీ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో పప్పుశెనగ కొనగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతోందని మండల వ్యవసాయాధికారి జె.శశికళ బుధవారం తెలిపారు. ఈ మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ చంద్రనాయక్ ఉత్తర్వులు వెలువరించారన్నారు. ప్రభుత్వం పప్పుశెనగకు క్వింటాల్ మద్దతు ధర 5,335 రూపాయలుగా నిర్ణయించిందని రైతులు దళారుల మాటలు నమ్మి బహిరంగ మార్కెట్‌లో తక్కువ ధరకు పప్పుశెనగను విక్రయించి నష్టపోవద్దన్నారు. ప్రభుత్వ కొనగోలు కేంద్రంలో పప్పుశెనగను విక్రయించాలనుకునే రైతులు రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఏఓ సూచించారు.

## ఉరవకొండ ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన పి.చంద్రమౌళి

### - జిల్లా పరిషత్ అకౌంట్స్ ఆఫీసర్‌గా బదిలీ అయిన యం.డి.అమృత్‌రాజ్

బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంపీడీఓ పి.చంద్రమౌళి

**ఉరవకొండ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** ఉరవకొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎఫ్ఏసీ) పి.చంద్రమౌళి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపీడీఓగా పనిచేస్తున్న యం.డి.అమృత్‌రాజ్ ఇటీవల జిల్లా పరిషత్ అకౌంట్స్ అధికారిగా నియమింపబడిన నేపథ్యం

## వైసీపీ నుంచి టిడిపిలోకి చేరికలు

**- సాదరంగా ఆహ్వానించిన మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్**

**టీడీపీలో చేరుతున్న వైకాపా నాయకులు**

**అనంతపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త బ్యూరో**

రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి రామగిరి మండలం కొండాపురం పంచాయితీ పరిధిలోని రెడ్డివారిపల్లికి చెందిన వైసీపీ నాయకులు షాక్ ఇచ్చారు. గ్రామానికి చెందిన గంగుల రామాంజనరెడ్డి, పంచాయితీ 8వ వార్డు మెంబర్ నాగరాజు కుటుంబాలు మాజీ మంత్రి పరిటాల సునీత సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతపురంలోని పరిటాల స్వగృహానికి వచ్చిన వారు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ మంత్రి సునీత, శ్రీరామ్ వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ నాయకుల విధానాలతో విసిగిపోయే తాము పార్టీలో చేరినట్టు రామాంజినరెడ్డి, నాగరాజు తెలిపారు. తెలుగుదేశం పార్టీతోనే రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పరిటాల సునీత సునీత మాట్లాడుతూ.. ప్రభుత్వంపై ఎంత వ్యతిరేకత ఉందని చెప్పడానికి ఇదే ఉదాహరణ అని అన్నారు. గ్రామాల్లో వైసీపీ నాయకులు చేస్తున్న పనులకు సొంత పార్టీ కార్యకర్తలు విసిగిపోతున్నారన్నారు. ఇంకా ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో మరిన్ని వలసలు చూస్తారన్నారు.

## పేదలందరికీ ఇళ్లు స్థలాలు ఇవ్వాలి

**నిరసన తెలియజేస్తున్న సిపిఎం నాయకులు**

**అనంతపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

స్థానిక తహశీల్దారు కార్యాలయం దగ్గర సిపిఎం పార్టీ నగర కమిటీ ఆధ్వర యంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కార్యాలయం ఆవరణంలో గుడిసెలు వేసి వినూత్న నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఒకటవ నగర కార్యదర్శిరామ్‌రెడ్డి మాట్లాడుతూ.. అధికారులు పేదల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నారని తెలిపారు. ధనవంతులకు ఒక న్యాయం-పేదలకు ఒక న్యాయంగా ప్రభుత్వ కార్యాలయాలు పనిచేస్తున్నాయని విమర్శించారు. పేదలకు చెందాల్సిన ప్రభుత్వ స్థలాలు చెందడం లేదని రాజకీయ నాయకులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, భూ కబ్జా దారులు ప్రభుత్వ స్థలాలను ఏదేచ్ఛగా వెంచర్లు వేసి లక్షల రూపాయలకు అమ్ముతున్నా అధికారులకు ఏ మాత్రం చలనం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర నాయకులు వెంకటనారాయణ, ప్రకాష్‌మసూద్, బాలు, వలీ, వెంకటొష్, నాగభూషణం, బాబా, ఇర్ఫాన్, ఏటిఎం, మున్ని, శివ, రామాంజి, ఇస్మాయిల్, నాగరాజు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి

**అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

మండల రమేష్

దళితుల జీవనంలో అభివృద్ధి ఆత్మగౌరవ హోదాను కల్పించేందుకు 1977 సంవత్సరంలో ఎస్ఆర్ శంకర కమిటీ ద్వారా అసైన్డ్ భూ చట్టం తీసుకొచ్చారు. ఆ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని విసికె పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండల రమేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళితుల భూములకు రక్షణ కవచంగా ఉన్న ఈ చట్టాన్ని ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోందని ఆరోపించారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో దళితుల భూములను ఆక్రమించుకున్న ప్రైవేట్ విద్యాలయాలు పరిశ్రమల యాజమాన్యాలతో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి కుమ్మక్కై అసైన్డ్ చట్టాన్ని సవరించి దళితులను మోసం చేశారన్నారు. పురుషోత్తం ముఖ్యమంత్రి కూడా అసైన్ బూచటానికి మరోసారి తూర్పు పొడుస్తూ దళితుల భూములపై హక్కులో కోల్పోయేలా కుట్ర పన్నుతున్నారన్నారు. దళిత ఓట్లతో గద్దెలకి ఇప్పుడు దళిత భూములను తాగేసేందుకు పన్నుతున్న పన్నాగాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలకు ఉధృతం చేస్తామని మండల రమేష్ హెచ్చరించారు.

## సప్లిమెంటరీ పరీక్షలు రాసుకునేందకు అనుమతి ఇవ్వాలి

**- ఎస్ఎఫ్ఐ, వైఎస్ఆర్ఎస్‌యు, బిఎస్‌పి నేతలు**

**ఎస్కేయూ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

**నిరసన తెలియజేస్తున్న దృశ్యం**

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు, ఇయర్ వైస్, సెమిస్టర్‌వైజ్ విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నామని, ఎందుకంటే ఇంకా చాలా మంది విద్యార్థులు ఒకటి, రెండు సబ్జెక్టులు మిగిలిపోయాయి. దీంతో వారు డిగ్రీ సర్టిఫికెట్ తీసుకోలేకపోతున్నారు. కావున వారందరిని దృష్టిలో పెట్టుకుని మానవతా దృక్పథంతో వారికి సప్లిమెంటరీ పరీక్షలు వ్రాసుకునేందుకు అవకాశ ంకల్పించాలని విసిని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యచంద్ర యాదవ్, వైఎస్ఆర్ఎస్‌యు నాయకుడు పిహెమంత్‌కుమార్ బిఎస్‌పి నాయకులు హరిప్రసాద్ బాధిత విద్యార్థులు రజిని, చంద్రశేఖర్, సంజీవ్‌నాయక్, రాజశేఖర్, పవన్, ప్రకాష్, మురళి, సుదర్శన్ పాల్గొన్నారు.

## వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం

వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం చేస్తున్న దృశ్యం

**అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

అనంతపురం నాలుగో రోడ్డు 44వ డివిజన్‌లోనివాసం ఉంటున్న పేద కుటుంబానికి చెందిన 4 సంవత్స రాలు తౌసిఫ్ మూత్ర నాళ ఇన్‌ఫెక్షన్ వ్యాధితో బాధపడు తున్నాడు. ప్రాథమిక వైద్య చికిత్సలు చేయించగా వైద్యులు శస్త్ర చికిత్స అవసరమని తెలపడం జరిగింది. ఇందుకుగాను 40వేలు వరకు ఖర్చు అవుతుందని చెప్పారు. వారు నిరుపేద కుటుంబం కావడంతో మధుసూధన్‌గౌడ్, ద్వారా ఆదరణ సేవా సమాజ్ ట్రస్టును సంప్రదించి వైద్యం కొరకు సహాయం కోరగా బుధవారం చిన్నారి తౌసిఫ్ చికిత్స కొరకు మన ట్రస్టు సభ్యులు, దాతలు,మిత్రులు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు స్పందించి రూ.30వేలు సహాయం అందించారు. ధనాన్ని వారి తల్లికి అందించడంజరిగింది. వారు దాతలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు తాడిమర్రి లాల్‌బాషా, ఉపాధ్యక్షురాలు ముంతాజ్, 44వ డివిజన్ మధుసూధన్‌గౌడ్, ట్రస్టు ట్రెజరర్ షకీలుద్దీన్ పాల్గొనడం జరిగింది.

## నిపుణుడికి జిల్లా ఎస్పీచే సన్మానం

**అనంతపురం క్రైం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

**రామాంజినేయులును సన్మానిస్తున్న జిల్లా ఎస్పీ పక్కీరప్ప**

అనంతపురం జిల్లాలో పోలీసు అధికారులు, సిబ్బందికి గత వారం రోజుల నుంచి సైబర్ నేరాల దర్యాప్తుపై తర్ఫీదునిచ్చి మెళకువలు సూచించిన హైదరాబాద్ సైబర్ ఎక్స్‌పర్ట్ రామాంజినేయులుకు జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి సన్మానం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాల తీవ్రత అధికమైన నేపథ్యంలో ఆ నేరాలను అధిగమించేందుకు దోహదపడే మెళకువలను వర్చువల్ మీటింగ్‌ల ద్వారా జిల్లా పోలీసులకు శిక్షణ ఇవ్వడం అభినందనీయమని ఎస్పీ ఆయనను ప్రశంసిస్తూ మెమెంటో అందజేసి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ విభాగం ఎస్సై సుధాకర్‌యాదవ్ పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ అభ్యర్థులకు ఫిజికల్ ట్రైనింగ్

**తర్ఫీదు ఇస్తున్న పోలీసులు**

**అనంతపురం క్రైం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు పోలీస్‌కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు ఉచిత ఫిజికల్ ట్రైనింగ్ జిల్లా పోలీసు అధికారులు ఇస్తున్నారు. జిల్లా పోలీస్ లైబ్రేరికి చెందిన 94 మంది అభ్యర్థులు ఈ పరీక్షల్లో క్వాలిఫై అయి ఈవెంట్స్‌కు ఎంపికైన విషం తెలిసిందే. వీరిలో ఆసక్తి ఉన్న వారితోపాటు క్వాలిఫై అయిన పోలీసు పిల్లలకు కూడా స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో 1600 మీటర్లు రన్నింగ్, 100 మీటర్ల రన్, లాంగ్ జంప్‌లపై ఉదయం, సాయంత్రం సుశిక్షితులైన సిబ్బందిచే తర్ఫీదునిస్తున్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు కోసం బిఎస్‌పి ఆందోళన

**ఎస్కేయూ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

**ఆందోళన నిర్వహిస్తున్న దృశ్యం**

అనంతపురం జిల్లాకు చెందిన చాలా మంది డిగ్రీ సప్లిమెంటరీ విద్యార్థులు తమ సమస్యలను బహుజన సమాజ్ పార్టీ దృష్టికి తీసుకుని రాగా జిల్లా ఇన్‌చార్జ్ కాసాని నాగరాజు, అనంతపురం నియోజకవర్గం అధ్యక్షులు హరిప్రసాద్, నియోజకవర్గ కన్వీనర్ హేమ సుందర్ కలిసి బుధవారం శ్రీకృష్ణదేవరాయల విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రామకృష్ణరెడ్డిని కలిసి విద్యార్థుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కాసాని నాగరాజు మాట్లాడుతూ.. ఎస్కేయూ అనుబంధ డిగ్రీ కళాశాలలో 3 సంవత్సరాల కాల వ్యవధి గల డిగ్రీ కోర్సులలో చేరి ఉత్తీర్ణత సాధించలేక, సప్లిమెంటరీ పరీక్షలు రాయవలసిన విద్యార్థులకు కేవలం 3+3 సంవత్సరాలలో ఉత్తీర్ణత సాధజంచాలనే నిబంధనలు ఉండడం ద్వారా తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు. భవిష్యత్తు నాశనం అవుతుందనే ఆందోళనలు, అధిక భవయంతో చాలా మంది విద్యార్థులు మానసిక ప్రశాంతత లేక తీవ్రమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం లేక పోలేదన్నారు.

## మా సమస్యను తీర్చండి సారూ..

**తమ బాధను వెల్లబోసుకుంటున్న బాధితులు**

**అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

2020లో ప్రభుత్వం పేదలకు ఇళ్లకు మంజూరు చేసి 50 మందికి గొటుకూరు గ్రామంలో ఇంటి పట్టాలను ఇవ్వడం జరిగింది. అయితే ప్రభుత్వం ఇచ్చిన 2 ఎకరాలను డిసి లాండ్ పూర్వం కదిరెప్ప అనే వ్యక్తి పేరు మీద ఉండింది. అయనకు గతంలోనే లాండ్ బదులు పక్కన 2 ఎకరాల భూమిని ఇచ్చారు. అయినా ఆ భూమికి కూడా అమ్ముకుని, ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చిన హౌసెస్ కడుతున్న భూమి కూడా నాకే కావాలి అని కోర్టులో ఇంజెక్షన్ ఆర్డర్ తెచ్చుకుని కొందరు రాజకీయ నాయకుల సహాయంతో ఇల్లు కట్టుకుంటున్న వాల్లను ఇళ్లను కూల్చివేస్తాము అని బెదిరిస్తున్నారు. మేము కలెక్టర్‌కి, తహశీల్దారుకి ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా వాళ్లకే అందరు సపోర్టు చేస్తున్నారన్నారు. అప్పు చేసి ఇళ్లను కట్టుకుంటున్న వాల్లు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇళ్లకు బిల్స్ పడకుండా స్టాప్ చేపించారు. ఈ ప్రాబ్లమ్ మేము ఎలా సాల్వ్ చేసుకోవాలని వేడుకున్నారు.

## త్వరలో విద్యార్థులకు 500 లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్ఓ వాటర్‌ప్లాంట్

**పాఠశాలలోని విద్యార్థులు**

**అనంతపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త బ్యూరో**

శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలో ఉన్న జడ్పి సెంట్రల్ స్కూల్ పెనుకొండ ప్రిన్సిపాల్, స్టాఫ్, విద్యార్థులు స్కూల్‌లోని త్రాగునీటి సమస్యను సాహితీ గగన్ మహల్ సంస్థ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది జె ప్రతాపరెడ్డి దృష్టికి తీసుకొని పోవడం జరిగింది. ఈ విషయంపై ప్రతాపరెడ్డి, యంవి.రావు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండి, సీఈఓ (ముంబాయి) తాగునీటి సస్యను వివరించటం జరిగింది. ఆయన 500 లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్ఓ వాటర్‌ప్లాంట్ ఏర్పాటుకు అంగీకరించారు. ఈ ప్లాంట్‌ను కార్పోరేట్ సోషియల్ రెస్పాన్సిబులిటీ క్రింది సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, సెంట్ బ్యాంకు హోంలోన్ ఫైనాన్స్ లిమిటెడ్ నిధులు మంజూరు చేసింది. ఈ ఆర్ఓ వాటర్‌ప్లాంట్ ఏర్పాటు వలన ఇక్కడే ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, గగన్ మహల్ పాఠశాల విద్యార్థులకు మంచి నీరు అందుబాటులోకి వస్తుంది.

## శనగలు కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధం రైతులు ఏర్పాటు చేసుకోండి

**అనంతపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లాలో రబీ 2022-23లో శనగలు పండించిన రైతుల నుంచి ప్రభుత్వ మద్దతు రూ.5,335 క్వింటాకు ధరపై శనగలుకొనుగోలు చేయుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అనుమతి ఇవ్వడం జరిగింది. కావున జిల్లాలో శనగలు పండించిన రైతులు రైతు భరోసా కేంద్రాల ద్వారా పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము. కేవలం ఈ క్రాప్‌లో నమోదు అయి ఉండి సిఎంఎపిపిలో నమోదు చేయించుకున్న వారి నుంచి మాత్రమే కొనుగోలు చేయడం జరుగును. కొనుగోలు కింద్రాలను ఆర్‌బికెలలో ఏర్పాటు చేయడం జరుగును. కావున ప్రతి యొక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నాము.

## అడిగిన వెంటనే స్పందించిన రాప్తాడు ఎమ్మెల్యే

**రాప్తాడు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

**రోడ్డును పరిశీలిస్తున్న దృశ్యం**

రాప్తాడు మండలప రిధలోని బుక్కచర్ల గ్రామానికి చెందిన గ్రామస్తులు బుక్కచెర్ల నుంచి రంగంపేటకు వెళ్లు దారి సరిగా లేదని ఎమ్మెల్యేని అడగగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డిని, ఎంపిడిఓ సాల్మన్‌రాజ్, జేఈ ఓబులదాస్ వెళ్లి చూసి తొందరలో పనులు మొదలు పెట్టామని అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుక్కచెర్ల గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ కళాశాలను సీజ్ చేయాలి

**-ఆర్ఓకి ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతి**

**ఆర్ఓకి వినతిపత్రం అందజేస్తున్న ఐక్య విద్యార్థి సంఘాల నేతలు**

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

అనంతపురం నగరంలో ఫీజుల పేర్లతో విద్యార్థులను వేధిస్తున్న నారాయణ కళాశాలను సీజ్ చేయాలని అనంతపురం నగరంలోని ఆర్ఐఓ కార్యాలయంలో ఆర్ఐఓ సురేష్‌బాబుకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుళ్లాయిస్వామి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమాఖ్య సురేష్‌యాదవ్, ఏఐఎస్‌బి జిల్లా కార్యదర్శి పృథ్వి, ఏపిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రాఘవేంద్ర మాట్లాడుతూ.. రెండు రోజుల క్రితం బస్టాండ్ దగ్గర ఉన్నటువంటి నారాయణ జూనియర్ కళాశాలలో భవ్యశ్రీ ఎంపిసి మొదటి సంవత్సరం చదువుతున్న అమ్మాయి 12వేల రూపాయలు ఫీజు, 820 రూపాయలు రికార్డు ఎగ్జామ్ ఫీజు పెండింగ్ ఉండటంతో రెండు రోజుల క్రితం తల్లిదండ్రులకు ఫోన్ చేసి ఎగ్జామ్ ఫీసు కళాశాల ఫీజు కడితేనే నన్ను పరీక్షలు రాపిస్తారంటూ లేదంటే రాయనివ్వరని తల్లిదండ్రుల వద్ద వాపోయిందన్నారు. నారాయణ విద్యాసంస్థలలో ఫీజుల పేర్లతో విద్యార్థులను పరీక్షలకు హాజరు కానివ్వమని విద్యార్థులను వేదిస్తున్నారన్నారు. కావున వెంటనే ఆ కళాశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

## వరి పొలాలను పరిశీలించిన ఏఓ చిన్నమ్మ

**వరి పైరును పరిశీలిస్తున్న ఏఓ చిన్నమ్మ**

**శింగనమల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

మండల పరిధిలోని శ్రీరంగరాయలు చెరువు ఆయకట్టుకింద రబిలో సాగు చేస్తున్న వరి పైరును బుధవారం మండల వ్యవసాయ అధికారి చిన్నమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరి ఆకులు ఎరుపు రంగుకు మారినట్లైతే చిలిటెడ్ జింక్ సల్ఫేట్ 2 గ్రాములు, ఐరన్ సల్ఫేట్ లేదా అన్నబేది 2 గ్రాములు ఒక లీటరు నీటికి కొద్దిగా నిమ్మకాయ రసం కలిపి వారానికి ఒకసారి పిచికారి చేసుకుంటే ఈ లోపాలను నివారించ వచ్చని రైతులకు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అక్కమ్మ, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా హోమాది కార్యక్రమాలు

**హోమాలు నిర్వహిస్తున్న దృశ్యం**

**అమడగూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

మండలంలోని ఏ.పుట్లవాండ్లపల్లి గ్రామంలో వెలసిన శ్రీచెంద్రాయునిస్వామి నూతన ఆలయం నిర్మాణం కొరకు పూజా కార్య క్రమాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా వేదపండితులు నాగేంద్రశర్మ దంపతుల ఆధ్వర్యంలో హోమాది కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని శ్రీచెంద్రాయునిస్వామి ఆలయం పాతబడడంతో ఆ గుడిస్థానంలో నూతన ఆలయం నిర్మాణానికి పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ దాదాపు 120 కుటుంబాల వాల్మీకులు వున్నారని ఇతరులు ఎవరూ లేరని ఆలయం నిర్మాణానికి ప్రతి కుటుంబం వారు 5116 రూపాయలు ఇస్తున్నారన్నారు. దీంతో గుడి నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. శ్రీచెంద్రాయునిస్వామి నూతన ఆలయం చేపట్టడం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. అంతేకాకుండా అన్ని విషయాల్లో పెద్దమనిషిగా నాయకునిగా చేదోడు వాదోడుగా వుంటూ తమకు సహకరిస్తున్న మాజీ జెడ్‌పిటిసి పొట్ట పురుషోత్తమరెడ్డి ఆలయం నిర్మాణానికి విరాళం అందచేస్తున్నారన్నారు. ఆలయం నిర్మాణానికి ప్రతి ఒక్క దాతలకు మా గ్రామం తరుపున ఆహ్వానం పలుకుతున్నామని పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫుడ్ ఫెస్టివల్

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

అనంతపురం ఆర్టీసి బస్టాండ్ సమీపంలో శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఎటిపి బ్రాంచ్7లో ప్రిన్సిపాల్ పర్వీన్ అధ్యక్షతన ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐఎం సుబ్బారెడ్డి, పిల్లల తల్లిదండ్రులు విచ్చేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలను, వాటి ఆవశ్యకతను తెలిపే చిత్రాలను చూసి ఆనందించారు. ఎజిఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. నేటి కాలంలో పిల్లల ఆహారపు అలవాట్లను వారు తింటున్న ఆహార పదార్థాల గురించి సుబ్బారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు డిన్ చంద్రమోహన్ ప్రీ ప్రైమరీ కోమలి, ప్రైమరీ ఇన్‌చార్జ మాధవి అభినందనలు తెలియజేశారు.

## ఎస్కేయూ కాంపిటీటివ్ సెల్‌లో శిక్షణ తరగతులు

**ఎస్కేయూ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

యూనివర్సిటీలో వివిధ పోటీ పరీక్షలకు ఆసక్తి ఉన్న వారు ఎస్కేయూ పోటీ సెల్ నిర్వహించే శిక్షణ సెషన్‌లను పొందవచ్చు. కోచింగ్ తరగతులు 10 నుంచి ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతాయి. మొదటి తరగతిని కేతన్‌గార్గ్ జాయింట్ కలెక్టర్ నిర్వహిస్తారు. ఆసక్తిగల విద్యార్థులు సర్వేహార్ట్.కాం లింక్‌లో లాగిన్ కావాలని తెలిపారు. ఈ అవకాశం 9 సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే అని పిఆర్ఓ డా.కె.రామ్‌గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వైసీపీ జిమ్మిక్కులు ఇక సాగవ్.. భవిష్యత్తు టిడిపిదే

**- ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్**

**మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్‌కు స్వాగతం పలుకుతున్న టిడిపి శ్రేణులు**

**పామిడి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త**

వైసీపీ జిమ్మిక్కులు ఇక సాగవని ప్రజలు చంద్రబాబునాయుడు పక్షాన ఉన్నారని భవిష్యత్తు టిడిపిదేనని గుంతకల్లు తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ పేర్కొన్నారు. మండల పరిదిలోని గజరాంపల్లి. పొగురూరు గ్రామాల్లో బుధవారం సాయంత్రం నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న గుంతకల్లు టిడిపి ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజదాని అమరావతిని విచ్ఛిన్నం చేయటానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మూడు ముక్కలాటతో రాష్ట్రాన్ని అదోగతి పట్టిస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబునాయుడును మరోసారి ముఖ్యమంత్రిని చేయటానికి సైనికుల్లా పోరాటం చేయాలని జితేంద్రగౌడ్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు ముసలిరెడ్డి, జింకల రామకృష్ణ, రాజేష్‌నాయక్, పల్లె శ్రీనివాసులు, వడ్డే ఆనంద్, పాళ్యం నారాయణస్వామి, రాయల్ రామయ్య, హనుమంతు, తలారి మస్తానప్ప, ఫజుల్, జిలాన్, మారుతీరెడ్డి, హనుమంతరెడ్డి, రామలింగారెడ్డి, దివాకర్, కరూరు శివశంకర్, దేవదాసు, స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు రామలక్ష్మి తదిరులు పాల్గొన్నారు.

## డిజిటల్ లావాదేవీలపై అవగాహన

**వీధివిక్రయదారులకు పేటీఎం కార్డులను అందజేస్తున్న దృశ్యం**

**పామిడి, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త**

నగదు లావాదేవీలు చాలావరకు తగ్గిపోవటం ద్వార ఎక్కడచూసినా డిజిటల్ లావాదేవాలకే ప్రాధాన్యతను ఇస్తున్నారని మెప్మా టిఎంసి చంద్రశేఖర్, పేటిఎం మేనేజర్ అప్రోజ్ పేర్కొన్నారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నందు మెప్మా ఆద్వర్యంలో బుధవారం వీధివిక్రయదారులకు డిజిటల్ లావాదేవీలపై అవగాహణ కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాతకాలం పోయి కొత్తకాలం వచ్చిందన్న చందంగా మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం పెరిగిపోయి అన్నిచోట్ల ఆన్‌లైన్ చెల్లింపులకు తెర తీస్తుండటంతో ప్రపంచం డిజిటల్ మయమైందని తెలిపారు. డిజిటల్ లావాదేవీలు పెరగటానికి కరోనా వంటి విపత్కర పరిస్థితులే ప్రధాన కారణంగా చెప్పవచ్చన్నారు. ప్రతిఒక్కరూ డిజిటల్ విధానానికి అలవాటు పడ్డారని తెలియజేస్తూ తోపుడుబండ్లపై పండ్లు, పూలు, కూరగాయలు విక్రయించే చిన్న చిన్న వ్యాపారులకు డిజిటల్ విధానం ఎంతగానో దోహదపడుతుందని వెల్లడించారు. అనంతరం వీధివిక్రయదారులకు ఉచితంగా పేటిఎం కార్డులను అందజేశారు. ఈకార్యక్రమంలో మెప్మా ఆర్పీలు, వీధివిక్రయదారులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాల్సిందే : ఎంపిపి యోగేశ్వరి

**సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి యోగేశ్వరి, ఎంపిడిఓ నిర్మలాకుమారి**

**శింగనమల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దమట్ల గొంది సర్పంచు రమేష్ మాట్లాడుతూ.. సోదనపల్లి సచివాలయంలో సిబ్బంది కొందరు నిరంతరం తమ సెల్‌ఫోన్లతో కాలక్షేపం చేస్తున్నారని, ప్రజా సమస్యల పరిష్కారం చేయడానికి కృషి చేయడం లేదని, సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎంపిపి యోగేశ్వరి మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా సచివాలయ సిబ్బంది నిర్ణీత సమయంలో ప్రజలకు సమస్యలు పరిష్కరించాలని ఇష్టాను సారంగా ప్రవర్తిస్తే అట్టివారిపై చర్యలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం ఎంఇఓ నరసింహరాజు మాట్లాడుతూ.. అనంత సంకల్పం కార్యక్రమం ద్వారా 10వ తరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చ

# రానున్నది హస్తం పాలనే

**- వైసిపి పని అయిపోయింది - ఆరు సూత్రాలతో అభివృద్ధి**

**- గెలుపు గుర్రాలకే టికెట్లు - కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తులసిరెడ్డి

**ముదిగుబ్బ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

రానున్న ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మీడియాచైర్మన్ తులసిరెడ్డి ధీమా వ్యక ్తం చేశారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ నిషార్అహమ్మద్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పార్టీ పని అయిపోయిందని, రానున్న రోజుల్లో జగన్ జైలుకు పోవడం ఖాయమని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు జగన్ ప్రభుత్వం పట్ల తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారన్నారు. జగన్ సర్కార్‌లో రాష్ట్రం అవినీతి, అరాచక, మద్యం, గంజాయి, జూదం, డ్రగ్ ఆంధ్రప్రదేశ్‌గా మారిపోయిందన్నారు. ల్యాండ్, శ్యాండ్, వైన్, బియ్యం, ఎర్రచందనం మాఫియాలు రాష్ట్రంలో రాజ్యమేలుతున్నాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టికి పూర్వవైభవం వచ్చే రోజులు దగ్గరున్నాయన్నారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు అతిత్వరలోనే కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి రావాలని వైసిపిలోని నాయకులు స్వగృహ ప్రవేశం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు సూత్రాల కార్యక్రమం అమలు చేసి దేశాభివృద్ధికి పాటుపడతామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్పా గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందవన్న విషయం ప్రజలకు తెలుసన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుపేద కుటుంబాలకు నెలకు 6 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. సంజీవని లాంటి ప్రత్యేకహోదా అమలుతో పాటు రాయలసీమకు ఉత్తరాంధ్రకు ప్రత్యేక తరహా అభివృద్ధి ప్యాకేజి అమలు చేస్తామన్నారు. వివేకా హత్య కేసులో సూత్ర, పాత్రదారులు ఎవరున్నారన్న విషయం ప్రజలందరికి తెలుసన్నారు. ఈ రోజు వివేకా సిబిఐ కేసును మన రాష్ట్రం నుండి పొరుగు రాష్ట్రానికి తరలించడం వైసిపి ప్రభుత్వానికి చెంప పెట్టులాంటిదన్నారు. రాబోవు ఎన్నికల్లో గెలుపు గుర్రాలకే టికెట్లు కేటాయిస్తామని పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు ఆయన బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఇన్‌చార్జ్ అశ్వర్థ, ముదిగుబ్బ మండల కన్వీనర్ నిషార్అహమ్మద్, నాయకులు శ్రీహరిప్రసాద్, రామకృష్ణ, అమర్‌నాథ్‌రెడ్డి, ప్రభాకర్, శివయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# చెప్పిన హామీలన్నింటిని అమలుపరిచాం

**ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి**

గ్రామాంలో పర్యటిస్తున్న ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి?

**బత్తలపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు చెప్పిన, చెప్పని హామీలన్నింటని 90శాతం మేర అమలు పరిచామని ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని టీచర్స్ కాలనీ, వడ్డెర కాలని, బిసి కాలనీలలోని వీధులన్ని తిరిగి ప్రజలతో ముచ్చటించారు. తమ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమపథకాలు ఎంతమేర లబ్ధి పొందింది వివరించారు. రాష్ట్రంలో ఈ మూడున్న రేళ్లలో కోట్లాధి రూపాయలు వెచ్చించి సంక్షేమం, అభివృద్ధి ప్రజల చెంత చేర్చామన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు సిద్ధం కావాలన్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు సమస్యలు ఆయన దృష్టికి తీసుకు రాగా వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపి కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, ఎంపిపి గుర్రం వనజ, జెడ్పిటిసి సభ్యురాలు కోటి సుధ, తహశీల్దార్ యుగేశ్వరిదేవి, ఎంపిడిఓ సాయి మనోహర్, ఎస్ఐ శ్రీహర్ష, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, సర్పంచు అక్కిం కాశమ్మ, ఇతర శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఆలూరు సాంబశివారెడ్డి

నూతన వదువరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

**శింగనమల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

శింగనమల మండలం కల్లుమడి గ్రామ సమీపంలోని పురాతన శివాలయంలో ఆనందరావుపేట గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు ముర్రయ్య యాదవ్, మనువడు బనగాని ఓంకార్ సంధ్య వివాహంనకు రాష్ట్ర ప్రభుత్వ విదా్య సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, డిసిఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం శివాలయంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నకేశవుల యాదవ్, కోరే రాముడు, కొండయ్య, శౌరెడ్డి, బొమ్మన గోపాల్‌రెడ్డి, ఎల్ఐసి నారాయణస్వామి, ఉల్లికంటిపల్లి చలమయ్యయాదవ్, ఉల్లికంటి పల్లి నాగరాజు, సుంకిరెడ్డి, మధన్‌మోహన్‌రెడ్డి, నల్లప్ప, పెద్ద వెంకటేష్, హోటల్ ఆంజినేయులు, భాస్కర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న బండారు శ్రావణిశ్రీ

వధువరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

**శింగనమల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

శింగనమల నియోజకవర్గం శింగనమల మండలం శింగనమల గ్రామం రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి (సిపిఐ) చిన్నప్ప యాదవ్ కుమార్తె అనూష అండ్ నవీన్ కుమార్‌ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన శింగనమల నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్‌బాల్ పోటీల్లో బంగారు పథకం సాధించిన భవాని

**తలుపుల,ఫిబ్రవరి08,ప్రభాతవార్త:**

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ అండర్-14 బాలికల పోటీల్లో ఓబుళరెడ్డిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విధ్యార్థిని భవాని ప్రతిభ చాటింది.ఫిబ్రవిరి 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు పశ్చిమ గోదావరి జిల్లాలో జరిగినటువంటి రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ అండర్-14 బాలికల పోటీల్లో ఓబుళరెడ్డిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విధ్యార్థిని పాల్గొని జిల్లా జట్టు ప్రథమ స్థానంలో నిలిచినందులకు బంగారు పథకాన్ని సాదించినట్లు వ్యాయామ ఉపాధ్యాయురాలు జయలక్ష్మి తెలిపారు.భవానీకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీవాత్సవరెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది అభినందనలు తెలియచేశారు.

సాఫ్ట్‌బాల్ పోటీల్లో బంగారు పథకం సాధించిన భవాని

# గృహసారథులు సచివాలయాల కన్వీనర్ల పాత్ర కీలకం

**- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి**

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

**అమడగూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

గృహసారథులు సచివాలయాల కన్వీనర్ల పాత్ర ఎంతో కీలకమని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరి కళ్యాణమండపంలో బుధవారం ఏర్పాటు చేసిన గృహసారథులు సచివాలయాల కన్వీనర్ల శిక్షణా కార్య క్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత గృహ సారథులు సచివాలయం కన్వీనర్లు, గ్రామ వాలంటీర్లదేనన్నారు. తిరిగి వైసిపి ప్రభుత్వం రెండవమారు అధికారంలోకి రావాలంటే ప్రతి ఒక్కరు కష్టపడాలని నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గజ్జల ప్రసాద్‌రెడ్డి, జెడ్‌పిటిసి కవిత శంకర్‌రెడ్డి, మండల కనీ ్వనర్ సూర్యనారాయణ రెడ్డి, రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ ఉమారాజు, రాష్ట్ర బట్రాజుల కార్పోరేషన్ డైరెక్టర్ మధుసూదన్‌రాజు, మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ నక్కల చిన్నప్ప, సహకార బ్యాంకు అధ్యక్షులు బొమ్మిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, సర్పంచులు షబ్బీర్, శ్రీధర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, శంకర్, రంగారెడ్డి, ఆదినారాయణ, ప్రకాష్‌రెడ్డి, వైకెపి ఎపిఎం గోపాల్, సిబ్బంది, ఎంపిటిసిలు పెద్దప్పయ్య, వి.నారా యణ, సూర్యనారాయణరెడ్డి, నాగరాజు, శ్రీరాములు, కొమ్ము సునీత, వెంకటలక్ష్మమ్మ, ఆదినారా యణ, సచివాలయం కన్వీనర్లు హరినాథ్‌రెడ్డి, దొడ్డప్ప, జయప్ప, ఉపసర ్పంచు నవీన్, పిఎలు సుధాకర్, తబ్రేజ్, మండలంలోని వివిధ పంచాయతీల వాలంటీర్లు, గ్రామ సచివాలయం సిబ్బంది, గృహ సారథులు సచివాలయం కన్వీనర్లు, వైసిపి నాయకులు, యువత గణేష్, బాబ్జాన్, మూర్తి, శంకర, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి మండల కన్వీనర్‌గా కొండూరు కేశవరెడ్డి

టిడిపి మండల కన్వీనర్ కొండూరు కేశవరెడ్డి

**అనంతపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త బ్యూరో**

పెద్దవడుగూరు మండలం టిడిపి మండల కన్వీనర్‌గా కొండూరు కేశవరెడ్డి ఎంపిక అయ్యారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం తాడిపత్రి నియోజకర్గ టిడిపి ఇన్‌చార్జ్ జెసి అస్మిత్‌రెడ్డి నన్ను కన్వీనర్‌గా ఎంపిక చేశారని తెలిపారు. అలాగే తెలుగు యువత అధ్యక్షులు కాసేపల్లి నాగేశ్వరరెడ్డి ఎంపికి చేశారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో టిడిపిలో కన్వీనర్‌గా ఎంపిక చేసినందుకు జెసి అస్మిత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా జెసి దివాకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మా ఎంపికకు సహకరించిన టిడిపి మండల నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. పార్టీకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, క్షేత్ర స్థాయిలో అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తానన్నారు.

# వైసీపీతోనే మైనార్టీల సంక్షేమం సాధ్యం

**- మైనార్టీలు నిన్ను నమ్మరు.. చంద్రబాబూ..**

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్

**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

రాష్ట్రంలో వైఎస్సార్సీపి సంక్షేమం, అభివృద్ధి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్ స్పష్టం చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, డైరెక్టర్లు గుల్జార్‌పేట ఖాజా, అమర్‌తాజ్, మీరం బాషా, జాయింట్ సెక్రెటరీ ఖాజా తదితరులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 4 శాతం రిజర్వేషన్లు అందించి ముస్లిం మైనార్టీ యువత నేడు ఉన్నత స్థాయిలో నిలిచేలా దోహదపడ్డారన్నారు. తండ్రి బాటలోనే నేడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పయనిస్తూ ముస్లిం మైనార్టీలకు రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందే దిశగా అత్యున్నత అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. సీఎం పదవితోపాటు పలు కార్పోరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్‌పదవులను మైనార్టీలకు కేటాయించారన్నారు. అంతేకాకుండా గత ఎన్నికల్లో 5 ఎమ్మెల్యే స్థానాలను ముస్లిం మైనార్టీల కోసం కేటాయించారని, సొంత మేనమామ రవీంద్రనాథ్‌రెడ్డి, కడప అసెంబ్లీ టికెట్టు అడిగినప్పటికీ అతనిని కాదని మైనార్టీ అయిన అంజాద్‌బాషాకు కడప టికెట్టు కేటాయించారన్నారు. అందుకు భిన్నంగా చంద్రబాబునాయుడు కేవలం ఒకే ఒక్క సీటు ఇచ్చారని, హిందూపురంలో సిట్టింగ్ ఎమ్మెల్యేగా మైనార్టీకి చెందిన అబ్దుల్ ఘని ఉన్నప్పటికీ అతనిని పక్కన పెట్టి బావమరిది బాలకృష్ణకు టికెట్టు ఇచ్చారన్నారు. మైనార్టీలు ఎవరూ చంద్రబాబును నమ్మే పరిస్థితిలో లేరని స్పష్టం చేశారు. అయితే ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొందరు ముస్లిం మైనార్టీల పేరిట పెయిడ్ ఆర్టిస్టులను చంద్రబాబునాయుడు దింపుతున్నారని, టోపీలు, గడ్డాలు పెట్టుకుని వచ్చే పెయిడ్ ముస్లింలను రాష్ట్రంలోని ముస్లింలు ఎవరూ నమ్మే పరిస్థితి లేరన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, అర్బన్ నియోజకవర్గంలో అనంత వెంకటరామిరెడ్డి వెంటే ముస్లిలంతా నడుస్తారని ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబు ట్రాప్‌లో ముస్లింలు పడవద్దని ఆయన సూచించారు. సమావేశంలో వైసీపీ నాయకులు కువయిట్ ఖాదర్‌బాషా, సచివాలయ కన్వీనర్లు గపాక్, ఇమ్రాన్, కోఆప్షన్ సభ్యులు సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# మార్ట్ ద్వారా మహిళలు మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశం

**- భారతి మహిళా మార్ట్‌ను ప్రారంభించిన ఎంఎల్ఏ, జెడ్పి చైర్పర్సన్**

మహిళా మార్ట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**బత్తలపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులు మరింత అభివృద్ధిలోకి రావడానికి మహిళా సంఘాల చేయూతతోనే మహిళా మార్ట్‌లను ఏర్పాటు చేయిస్తోందని, తద్వారా ప్రజలకు నాణ్యమైన, తక్కువ ధరకే నిత్యావసర వస్తువులు అందించాలని ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, జెడ్పి చైర్పర్సన్ బోయ గిరిజమ్మలు అశాభావం వ్యక్తం చేశారు. బుధవారం మండలకేంద్రంలోని తాడిపత్రిరోడ్డులో మహిళా సంఘాల సభ్యులే పెట్టుబడిదారులుగా రూ. 22లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన భారతి చేయూత మహిళా మార్ట్‌ను ఎంఎల్ఏ, చైర్పర్సన్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులందరూ ఏర్పాటు చేసుకున్న ఈ మార్ట్‌లో నాణ్యమైన వస్తువులు అమ్మి, న్యాయమైన వ్యాపారం చేయాలన్నారు. మహిళా సంఘాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కట్టుబడి వున్నారన్నారు. మార్ట్ ఏర్పాటు చేసుకున్న మహిళలకు శుభాభినందనలు తెలిపారు.

**గ్రామ సచివాలయాన్ని ప్రారంభించిన జెడ్పి చైర్పర్సన్**

మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన గ్రామసచివాలయాన్ని జెడ్పిచైర్పర్సన్ బోయగిరిజమ్మ, ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిలు ప్రారంభించారు. రూ. 40లక్షలతో నిర్మించిన సచివాలయం 1ని ప్రారంభించి ప్రత్యేక పూజలు చేశారు. అందులోని బాంబర్‌లను తహశీల్దార్ యుగేశ్వరిదేవి, ఎంపిడిఓ సాయిమనోహర్‌లు ప్రారంభించారు.

**పాడిరైతుల కొరకే సంచార పశు ఆరోగ్య అంబులెన్స్‌లు -ఎంఎల్ఎ ,జెడ్పీ చైర్పర్సన్**

జెండా ఊపి సంచార పశు ఆరోగ్య అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, జెడ్పి చైర్ సర్పన్ బోయ గిరిజమ్మలు

రాష్ట్రంలో సాడిరైతులు పశువుల ఆరోగ్యం పట్ల పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్ఆర్ సంచార పశు ఆరోగ్య అంబులెన్స్‌లను తీసుకువచ్చారని ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, జెడ్పి చైర్పరశన్ బోయ గిరిజమ్మలు అన్నారు. మండలకేంద్రంలో సంచార అంబులెన్స్ వాహనాన్ని రిబ్బన్ కత్తిరించి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిరైతులు తమ పశువులకు ఆరోగ్యం సరిగా లేని సమయంలో 1962అనే టోల్‌ఫ్రి నెంబరుకు ఫోన్ చేసిన వెంటనే అంబులెన్స్ వస్తుందన్నారు. నియోజకవర్గానికి రెండు అంబెలెన్స్‌లు కేటాయించినట్లు పశుసంవర్దకశాఖ అధికారి శుభదాస్ ఎంఎల్ఏకు తెలపగా ఒక అంబెలున్స్ బత్తలపల్లి, ధర్మవరం, తాడిమర్రి మండలాలకు, మరొకటి విస్తీర్ణంలో పెద్దదైన ముదిగుబ్బ మండలానికి కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి నరసయ్య, కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, ఎంపిపి గుర్రం వనజ, జెడ్పిటిసి సభ్యురాలు కోటి సుధ, తహశీల్దార్ యుగేశ్వరిదేవి, ఎంపిడిఓ సాయి మనోహర్, ఐకేపి ఏరియా కోఆర్డినేటర్ పరమేశ్వరరెడ్డి, ఏపిఎం సుదర్శనరాజు, పశుసంవర్దక శాఖ డిడి చంద్రశేఖర్, ఏడి శ్రీనివాసులు, పశువైద్యాధికారి గురునాథరెడ్డి, సర్పంచు అక్కిం కాశమ్మ, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, వైకాపా నాయకులు, మహిళా మార్ట్ ప్రతినిధులు రామాంజినమ్మ, ప్రభుకుమారి, ఈశ్వరమ్మ, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పివికెకె డిప్లొమా కళాశాలలో ఘనంగా ప్రారంభమైన స్వాధ్యాయ-2023

స్వాధ్యాయ-2023 ప్రారంభిస్తున్న దృశ్యం

**అనంతపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త బ్యూరో**

స్థానిక అనంతపురం, రుద్రంపేట పివికెకె డిప్లమా కళాశాలలో స్వాధ్యాయ-2023 పేరిట మూడు రోజులసైన్స్ ఎగ్జిబిషన్ నేడు ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వైస్ ఛాన్స్‌లర్ ఆచార్య ఎస్ఏ కోరి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆచారయ్య ఎస్ఏ కోరి మాట్లాడుతూ.. విద్యార్థులలో వైజ్ఞానిక అభిలాషను, అన్వేషణా దృక్పథాన్ని పెంపొందించుటకు ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్‌లు ఎంతో దోహదపడతాయని, ఇలాంటి ఆకర్యక్రమాల ద్వారా నవ నూతన యువ మేధస్సును కళాశాలలు ప్రోత్సహించాలని, వ్యవసాయ, ఆటో మొబైల్స్, పారిశ్రామిక, రవాణా ఇలా ఎన్నో రంగాల్లో పాలిటెక్నిక్ విద్యార్థులు, విద్యార్థి దశలోనే ఎందుకు అన్న ప్రశ్న వేసుకోవటం వల్ల జనించిన నూతన ఆవిష్కరణ లేనని, వాటి నేడు మనకు ఎన్నో సౌకర్యాలు సమకూరాయని తెలిపారు. కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ మాట్లాడుతూ.. చిన్నతనం నుండే విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకుని భవిష్యత్తులో ప్రజల అవసరాలకు తగ్గట్టు శాస్త్ర సాంకేతికతను కొత్త పుంతలు తొక్కించాలని ఆకాంక్షించారు. డిప్లమో విద్యతో ఉజ్వల భవిష్యత్తు ఉందని తెలిపారు. కాలేజీ ప్రిన్సిపాల్ జియన్ఎస్ వైభవ్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం స్వాధ్యాయ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నామని తెలిపారు. ఈ సవత్సరం కూడా 150కిపైగా నమూనాలు ప్రదర్శనకు వచ్చాయని తెలిపారు. వీటిని చూడడానికి దాదాపు 2000 మందికిపైగా వివిధ కాలేజి, పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు విచ్చేయుచున్నారు అని తెలిపారు.

నమూనాలను పరిశీలిస్తున్న

**స్వాధ్యాయ-2023లో ముఖ్య నమూనాలు :** అల్ట్రా సోనిక్ సెన్సార్ సహాయంతో డ్రైవర్ లేకుండా నడిచే సెల్ఫ్ డ్రైవింగ్‌కార్, ప్రత్యేకంగా అంబులెన్స్‌ల కోసం ఆటోమాటిక్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టం, స్మార్ట్ టెక్నాలజీ సహాయంతో ఆగ్రో ఆక్వా మానిటర్ సిస్టం, నదుల నీటి పరిశుధ్యానికి రివర్ క్లీనింగ్ బోటు, ప్లాస్టిక్ నుంచి ఎల క్ట్రిక్ విద్యుత్ ఉత్పత్తి పరికరం, పూర్తి సోలార్‌తో పని చేసే గ్రాస్ కటర్, చార్జింగ్ కోసం 12వి డిసి నుంచి 240వి ఎసిగా మార్చే పరికరాలు మొదలగు నమూనాలు సందర్శకులను అబ్బురపరుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ప్రొ.శ్రీనివాసులురెడ్డి, యాజమాన్య ప్రతినిధి కె.శ్రీకాంత్‌రెడ్డి, బాలాజీ పిజి కళాశాల ప్రిన్సిపాల్ డా.సుబ్బారావు, పివికెకె ఐటి ప్రిన్సిపాల్ డా.బండి రమేష్‌బాబు, డీన్ సంతోష్‌కుమార్‌రెడ్డి, ఏఓ మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

# కర్ణాటక అక్రమ ప్రాజెక్టుల నిర్మాణాన్ని వ్యతిరేకించాలి

**మొదటి పేజి తరువాయి...**అనంతపురంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏవిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కెవి.రమణ, ఏవిఎస్ నాన్ పొలిటికల్ జేఏసి అధ్యక్షులు, జాతీయ బార్ కౌన్సిల్ సభ్యులు ఆలూరు రామిరెడ్డి తదితరులు మాట్లాడారు. రాయలసీమలో మూడుప్రాంతాల సమానాభివృద్ధి, తద్వారా రాష్ట్రసర్వతోముఖాభివృద్ధి ఏవిఎస్ఎస్ ధ్యేయమని స్పష్టంచేశారు. సమాన అభివృద్ధి చేయకుంటే రాష్ట్రంలో మరోమారువేర్పాటువాదాలుతప్పవని హెచ్చరించారు. గతంనుంచి అన్యాయానికి గురైన రాయలసీమకు మరింత అన్యాయం ఉండాంటే ఈ ప్రాంత వాసుల డిమాండ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నెరవేర్చాలన్నారు. ముఖ్యంగా అర్బన్ భద్ర ప్రాజెక్టును అడ్డుకోవాలని, లేకుంటే రాయలసీమకు మరింత అన్యాయం జరుగుతుందన్నారు. 2003లోనే అప్పర్‌భద్ర ప్రాజెక్టు బ్యారేజ్ ఫౌండేషన్‌లో రివర్ బెడ్ లెవెల్ 1633 అడుగులు పూర్తయిందని, రైట్ బ్యాంకు పనుల్లో 4 నుంచి 5 మార్గాల ద్వారా నీరు బయటకు వెళ్లేలా సిద్దం చేశారని, ఎడమ కాలువ 11 కిలోమీటర్లు పూర్తి కాగా, కుడి కాలువ కూడా 2 కిలోమీటర్ల మేర పని జరుగుతోందన్నారు. తద్వారా 30 టీఎంసీల నీటిని లుపుకోవడానికి కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం సిద్దమైందని అన్నారు. అలాగే కర్ణాటక ఎన్నికల దృష్ట్యా లబ్ధి పొందేందుకే బిజెపి కేంద్ర బడ్జెట్‌లో రూ.5300 కోట్లు కేటాయించిందన్నారు. కర్నూలు డిక్లరేషన్‌ప్రకారం రాయలసీమకు అన్యాయం జరగనివ్వబోమన్న బిజెపి నేడు నిధులు ఎలా కేటాయిస్తుందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. అనంతపురం జిల్లా జీవనాడిగా ఉన్న హై లెవెల్ కెనాల్ (హెచ్ఎల్‌సి) ఎండిపోతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కాగా తుంగభద్ర డ్యామ్‌పై భాగంలో 295 టీఎంసీలకు మించి కర్ణాటక రాష్ట్రం నీటిని వాడుకోవడానికి వీలు లేదని బచావత్ ట్రిబ్యూనల్ ఆనాడే చెప్పిందన్నారు. అయినప్పటికీ కర్ణాటక ప్రభుత్వం ఏటా 325 టీఎంసీల నీటిని చౌర్యం చేస్తూ వాడకుంటున్నదని బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యూనల్ తన నివేదికలో తేల్చి చెప్పిందని గుర్తు చేశారు. విభజన చట్టంలో పేర్కొన్న మేరకు కృష్ణానది యాజమాన్య బోర్డు కేంద్ర కార్యాలయాన్ని తక్షణం కర్నూలులోనే ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. ఏదేమైనా సరే హైకోర్టును, కేఆర్ఎంబిని కర్నూలులోనే ఏర్పాటు చేయాలని, కడపలో స్టీల్‌ప్లాంట్; అనంతపురంలోని సెంట్రల్ యూనివర్సిటీకి తగినన్ని నిధులు కేటాయంచాలని, అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలని, వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోనే మూడు ప్రాంతాల సమగ్రాభివృద్ధి బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టి ఆమోదించాలని కె.వి.రమణ, ఆలూరు రామిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ క్రమంలో రాష్ట్రప్రభుత్వంపై